


**అ**వ్వ

అదే - మా అవ్వ

ఇప్పుడు లేదు! అది పోయి రెండేళ్ళాయె

'ఈ 'దినాలు' ఎంతలో గడుస్తాయి' అనిపిస్తుంది ఒక్కోసారి

'ఈ పొద్దు ఎంతకీ నడవదే' అనిపిస్తుంది మరోసారి

'ఇట్టాగే ఉంటే బాగు' చాలాసార్లు అనిపిస్తది.

ఈ అనిపించడం అంటే, మనం అనుకుంటున్నట్లు అనిపించక పోవడమే కదా! అయినా అనుకుంటూనే ఉంటాం. కాలాన్ని బట్టి నడుస్తూనే ఉంటాం.

'ఓరేయ్ కాముడూ! ఈ తరఖ' అంత బాగలేదురా మార్చుకో.

'బే పరువా'గా వుంటే కాలం కాటేస్తది. నువ్వు ఏమనుకుంటున్నావో గాని, కాలం కాటుకు మందు లేదు. కుదురుగా వుంటేనేరా మనిషన్నోడు కుదార్తంగా ఉండేది. నువ్వు అసలే ఆడపిల్లలు కలవాడివి. వాళ్ళేమో గోగుకాడల్లా ఎదిగితిరి. నీకు తెలిసినా, తెలవకున్నా, ఆడపిల్ల ఎదగడం అంటే గుండెల మీద కుంపటిరా 'జర' భద్రం అని చెప్పుతున్నట్టు - బాపు గీసిన గీతల బొమ్మ లెక్కన తలన మెలుస్తది.

మనసు 'లోగిలి' నిండా అదే నిండుతది. చందమామ లోని మసకలా - దాని ఒంటిని వదలని ముడతలు చల్లదనంలా బోసి నవ్వు, తనుగా కట్టెలను పేర్చి కాల్చిన రూపం, కాలగ మిగిలిన ఎముకలను, 'పారే' నీళ్ళలో కలిపిన తీరు, ఆగని దుఃఖం, ఇప్పుడు లేని దాని నడక, మనస్సును ఎంతకీ వదలని నడత, 'లీల'గా కలలో అదే అదే అనిపించే అభౌతికత. భ్రమ కాదనిపిస్తూ భ్రమింప చేస్తూ ఎన్నుగాసుకుని వదలని కదలని ఆకృతి.

మందలింపు! 'ఒరేయ్ నాయనా! ఎదిగిన పిల్లలు! ఆడ ముండలు! మగాళ్ళైతే ఎవడూ ఇటు తలతిప్పురురా!, పైగానేమో నాజూగ్గా పెంచితివి! చదవరులను చేస్తివి! ఇక ఊకోకు కూస్త మంచి పోరళ్ళను ఎతికి, ముడిపెట్టి, ముచ్చటగా వాళ్ళతో తోలు. లేకుంటే ఈ లోకం పాడుగాను, వాళ్ళేపే చూస్తుంటది. కదిపే ప్రతి అడుగునూ గమనిస్తది. బాగుంటే చప్పరిస్తది! బాగు తప్పితే బురద చిమ్ముతది. అయినా నీ పిచ్చిగాని ఆడపోతులకు చదువేందిరా? వాళ్ళకు నౌకరులేంది? మా కాలంలో ఈ పాపం చూడలేదు! ఈడేరిన 'పోరిని' తోడులేకుండా గడప దాటనిచ్చినామురా! వాళ్ళు ఎంత చదవరులైతే మాత్రం నౌకరులొస్తే మాత్రం లగ్గం చేయక తప్పుతాదిరా! అయినా వాళ్ళ సంపాదనతో 'ముద్ద' మింగాలన్న ఆలోచనేందిరా! మొదట అసలు నువ్వు దానికి ఏం ఇస్తావో తేల్చుకో! అని వెన్ను తట్టుతున్నట్టు - మనసునిండా మంచిని కోరుకుంటూ ఇప్పుడే కళ్ళ ముందు శుభం జరగాలని ఆరాటపడే రూపం, 'నౌకర్ల కోసం వాళ్ళు తిరగటం' అవి రాకపోవడం, ఇంత చదువుకు నౌకర్లు లేవని 'బెంబేలు' పడడం, డొక్కలు నింపవని దిగులు పడడం, నిత్యం చెవితెగిన మేకల్లా అరిసెడి ప్రభుత్వం, పథకాలు, వాటి అందలాలు, ఆశలు దొరికేవి కావా?' అని ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతుంటే-

'అరే నాన్నలూ, ఉద్యోగాలు మనకు రావురా! కొండ మీది కోతులవి! క్రిందికి దిగవు. మధ్యన పెద్దోళ్ళ మతలబులు చాలా వుంటాయిరా. వాటెంట లగెత్తేందుకు బోలెడు 'దుడ్డు' కావాలిరా! రంకు రాజకీయాలోళ్ళు - బడా ఉద్యోగస్తులు, బ్రోకర్లు , గట్రా తెలిసి వుండాలి! వాళ్ళు మనని 'కనికారం'తో చూస్తుండాలి! ఊర్కే ఎవరికైనా 'కనికారం' 'పెరుగుతాదిరా! అంతో ఇంతో 'ముదుపు' లివ్వగలగాలి ఇవ్వలేక కథలు పడుతుంటే! 'బిద్దా సైసు' గట్ట పొంగకు! కసరపడితే ఏం వస్తదిరా! గోడకు చెవులుంటాయి! గుట్టు గట్టున పడుద్ది! నూటికో కోటికో ఏడనో ఓ మంచి మారాజు దొరికి దయతలిచేలాగుంటే - వాడి మనసు విరుస్తరు రా! అయినా కాముడూ మన బ్రతుకున యాసట అనేది బొత్తిగ రాకూడదురా! మంచిగ పెద్ద చదువులు చదివిన్రు కదరా! ఏదో ఒకటి దొరక్కపోదు! అన్న ఊరడింపు! 'నౌకర్ల' కోసం రోడ్డున పడి ఆఫీసుల చుట్టూ తిరిగి వస్తే 'మంచి కూరైనా చేసినావే' అని పక్క పాకలోళ్ళ పలకరింపు (మిగిలితే తమకింత విదిలిస్తే బాగు అన్న ఆశ) ఉన్నదేదే తోడుకొని గబగబ ఇన్ని గంజి నీళ్ళలో ఉప్పు వేసుకొని ఆబగా తినే స్థితి.

ఈ లోపు చదివిపిచ్చేందుకు, అప్పు ఇచ్చిన సేటు బేగి వచ్చిపొమ్మని కబురు.

'ఇగో' నే ఎవరనుకున్నావు. అప్పు ఎగ్గొడతానను కున్నావా? అణాపైసలతో తీరుస్తా! 'ఇజ్జత్' లేనోడిని కాదు! అదే తప్పితే ఉన్న చలకన నిలువునా అమ్మి కడతా! చాలకుంటే జీతం చేస్తా! ఎగ్గొట్టానా! ఆ! వ్యవసాయం చేసేటోడంటే - బికారి ఎదవ అను కుంటున్నావురా! ఈ ప్రభుత్వాలు ఎట్టా తిప్పలు పెట్టినా, ఇంకా మిగిలినోడిని. వ్యవసాయం చేస్తున్నాను! అన్న బోకరింపు. గుడిసెకొచ్చి పెరిగిన అప్పు ఎట్ట తీర్చాలో తోచక, మోకాళ్ళ నడుము తలెట్టుకోని కూకుంటే - ఆగని కన్నీరు. వీటన్నింటినీ వింటూ భరిస్తూ, మమ్ము ప్రాణంలా అరుసు కున్న అవ్వ ఏది లేదు, లేకున్నా ఏడ నుంచో కాస్తునట్టుగా

చూస్తున్నట్టుగా 'చల్లగనే ఉంటరులేరా' అంటున్నట్టుగా ప్ప్ అసలు దాని తరఖే వేరు.

కాలం 'ముందుకు పోతున్నదంటే – దానికి మాలావు కోపం. ముందుకో వెనక్కో తెలియదు కానీ మొత్తానికి పోతనే వున్నదిరా! అనెడిది నిండుగ నవ్వుతూ!

'ఏందే' అని ఎవరైనా అడిగితే 'నడుస్తున్నట్టు నడకైతే కళ్ళబడుతున్నది గదా! అని 'అరేయ్ ఈ ముచ్చట విను, జొన్న, సజ్జ, వరిగ, తైద, పెసర, కంది అలసంద మస్తుగ పండే చలకలు గదరా మనవి! ఇప్పుడా పంటలు ఏవి! చలకలవే, మనుషులు వాళ్ళే కానీ, జొన్నలు తొక్కే ఇళ్ళు ఎక్కడైనా కనబడుతున్నాయి రా! లోగ కోడికూత వినపడుతుంటేనే 'రోకలి' పోట్లు వినపడేవి. మోట బావుల కింద పండెడి 'తరి పొలాలు' ఏమయ్యాయి. పాకల నిండుగ పశువులు, గంపల కింద కిటకిటకిట కోళ్ళు! బీళ్ళలో గొర్రె జీవాలు! 'గిరి'లలో బాతులు గుంపులు! ఇంటిచూర్లని వదలని పిచ్చుకలు, వేప చెట్లని వదలని కాకులు, చీమకోళ్ళు, గడప కడ్డంగా కుక్కలు, 'గూడేల' మధ్యన వీధి బాగోతాలు, తోలు బొమ్మల ఆటలు, అయ్యార్ల గుళ్ళలో పురాణాలు, రచ్చబండ చెట్ల నీడన బుర్ర కథలు యెవ్విరా! యాడపోయే! ఇవన్నీ మనం మురిపంగా చూసినవే కదా! బయినీళ్ళ పోతరాజు కథలు, మాతంగి చిందులు, సంక్రాంతి హరిదాసులు, డూడూ బసవన్నలు, శివరాత్రి జంగాలు, శంఖునాదాలు. దసరా పంతుళ్ళ ఊరేగింపులు – సీతారాముల పెళ్ళిళ్ళు, పానకాలు, యెయ్యిరా, ఆ సంబరాలు యెయ్యి కనిపించకుండా కనుమరుగాయెనే! అదే నేల! అదే గాలి! అదే ఎండ! అదే కాలం, అవే ఊళ్ళు, అవే చెట్లు, పుట్టలు, కాయకసర్లు, మరి అసలా ఊసులే ఏమయిపోయె! కాలం గానీ వాటిని కాటేసిందటరా! లేక ఆకలి పరుగున అంతా కనుమరుగయిుందా!

'మిరప, పసుపు, పత్తి పంటలు మొదలాయే! దానికి తోడు సాంబ బియ్యం 'పైసల' పంటలటరా ఇవి, బావులెంట బోరులు – నీరు పాతాళంకి అంటుతుండె' మన చలకలూ తాకట్టుననే, గుడిసెలు తాకట్టుననే, పుస్తెలూ తాకట్టుననే, పశువులు, జీవాలు తాకట్టుననే, పొలం ఏమో చినుకు పడక 'పడావు'. చచ్చినప్పుడు పూడ్చి పెట్టే నేల కోసం తగాదాలు! చచ్చినోడికేం నిశ్చింత! ఏందిది?' అని అదోలా విరగబడి నవ్వి – ఇదంతా మార్చేరా! మనం ఈడనే వున్నాం! ఏడకీ పోలా! చూస్తున్నం! ఈడ మనదేది కాదు. లేదు! కానీ అంతా మనదేనని అనిపిస్తుంటది! పెత్తనం మాత్రం ఎవరిదో! చెప్పెటోడు కనబడడు చేసేటోళ్ళం మనమే కదా! నడక మనదే నడిపించేవాడు తెలవదు! అంతా మనది అనిపించే మనది కానిది!

మన బ్రతుకు జాతకాలపై (ఏలికలైన) నాయకుల సంతకాలు! కాలే కడుపులపై చచ్చిన బదుగులపై ఏసి గదుల్లో మన వాళ్ళ అలకలు, అలవోకగా కబుర్లు! అప్పుడప్పుడూ సిగపట్లు! నాది గొప్ప – నాదే అసలు గొప్ప అన్న చిత్ర విచిత్ర ప్రదర్శనలు, బూకరింపులు! సవాళ్ళు! మదత మతలబులు! ఈ మధ్యన రైతుల – మగ్గాల చావులు! వీటికి ఉదారపు రాయితీలు, ఖరీదులు (ఇచ్చేది వీళ్ళ అబ్బ సొమ్ము అయినట్లు ప్రదర్శనలు) వీటిపైన చర్చలు, సరళీకరణ, ప్రైవేటీకరణ, అట్టహాసాలు, విన్యాసాలు.

మరి ఇదంతా కనిపించినా ఇక్కడ మనిషి 'భ్రమ' కాదుగదా!

"కాదే! ఎదురుగా నీవైపు, ఆశగా చూస్తూ వస్తున్నాడు! ఈ శాల్తీ బ్రతుకాటపైన ప్రపంచీకరణకు గురి! ఆరని ఆలోచనలు. ఇందున మార్పు చేర్పులను ఆహ్వానిస్తూ పెద్దల ఆదేశాలు! ఆ సలహాలపైన కొంగొత్త పథకాలు (వారి బుర్రకు తట్టిందే వేదం) ఋణ మేళాలు సబ్సిడీలు (వాళ్ళకు పర్సంటేజీలు వచ్చే కాడ) ఇంకా బుర్ర తిరిగితే

# పీచు మిఠాయి

చదవడమూ, వ్రాయడమూ తెల్సిన వాడికి
వినడమూ వినిపించడమూ కూడా తెలియడం
ఖచ్చితంగా కళే అవుతుంది.
మొట్టికాయలు తిన్నాక గాని
బట్టీపట్టిన పాఠాలు గుర్తుకురాని మా మెదళ్ళకి
నీ ధారణా విన్యాసం నిజంగా ఓ అద్భుతం

కవిత్వోద్యానవనంలో కలియ తిరిగి
రంగుల పూలన్నీ పోగేసి
ఏ మకరంద మే పుష్పానిదో వివరిస్తూ
వింటోన్న శ్రోతల తలుపులు మరింత తీయనయ్యేలా
చిలకరించే సీతాకోకవి నువ్వు

నిజానికి నువ్వు
వంద గదుల తేనెపట్టువి
పూమకరందం తేనెతుట్టెలోనే
పుట్టుతేనెగా మారినట్టు
ఎవరో రాసిన కవిత-నీ ధారణతోనే
పరిపూర్ణ మాధుర్యాన్ని సంతరించుకుంటుంది
ప్రారంభంలో చెవుల్ని మాత్రమే
నీకప్పగించి కూర్చుంటామా
మాకు తెలీకుండానే-వశం తప్పిన
మా మనసుల్ని కట్టిపడేసుకుంటావ్ నువ్వు

రకరకాల బొమ్మల్ని చుట్టి
చేతికందించే పీచు మిఠాయివాడిలా
నువ్ తియతియ్యని కవిత్వ బొమ్మల్ని
అప్పచెప్తుంటే-మేమంతా పిల్లలమైపోతాం
మధ్యమధ్యలో-జీవితం సూర్యుడి కింద
మినీ కవితల భూతద్దాన్నుంచి
గుండెను చురుక్కుమనిపిస్తుంటావ్ నువ్వు

☆☆☆

ఆకాశం తెరచాపనెత్తి
గోదారి ప్రతిబింబాన్ని నువ్ మాకు చూపెడుతున్నప్పుడు
మేమంతా
'అయిసు' బండి వాడి వెనుకబడ్డ పిల్లల్లా
ఆనందంగా "అద్దేపల్లి" హృదయం వెంట బడతాం
డబ్బు మబ్బులు కమ్మిన జీవితాకాశాన్ని
"కొప్పర్తి" చెయ్యెత్తి చూపిన దృశ్యాన్ని
నువ్ మాకు చూపెడుతున్నప్పుడూ
కన్నవాడి కాఠిన్యాన్ని "భగ్వాన్" భారంగా
వినిపిస్తోన్న చప్పుడు నువ్ మాకు
వినిపిస్తున్నప్పుడు
జీవితాన్ని అద్దంలో చూసినట్టుంటుంది.
"శిఖామణి" చిరుమొలకను నువ్
ఒకటికి రెండుసార్లు అప్పచెబుతుంటే
నిజంగానే ఇంద్రపీఠం ఇరుకనిపిస్తుంది
జ్ఞానపీఠం చిన్నదయిపోతుంది.
"ఎండ్లూరి" గూర్ఖా చిల్లర గొంతుకతో
అచ్చాసాబ్ అని నిన్ను కీర్తిస్తున్నట్టుంటుంది!
ధారణ వల భుజానేసుకుని
కవిత్వం చేపలను వేటాడుతూ
సాహిత్య సముద్ర తీరాన సంచరించే
నీతో మాట్లాడుతుంటే
మినీ కవితల ముత్యపు చిప్పలూ
చమక్కుల గులకరాళ్ళూ ఎన్ని పోగవుతాయని?

☆☆☆

నిన్ను కనే ముందు
నీ తల్లి ఏ దేముణ్ణే వరమడిగిందో తెలుసుకోవాలనుంది
నీకు మాటలొచ్చే ముందు
వసతో బాటుగా ఏ మూలికను రంగరించిందో
అడిగి కనుక్కోవాలనుంది
మాట వరసకే-
మామూలుగానే- అయినా
మరీమరీ అడుగుతున్నాను
మిత్రమా
నిజం చెప్పు
చిన్నప్పుడు నువ్వెన్ని
"మెమరీ చిప్పుల్ని" మింగేసేవ్!!

*(ఇప్పటివరకూ తెలుగు సాహిత్య చరిత్రలో లేని అసాధారణ 'వచన కవిత్వ ధారణ' చేస్తున్న మిత్రుడు పి. ఆర్. ఎల్.స్వామి కోసం)*

**–డా. ఎల్.కె.సుధాకర్**

ఉచితాలు (అనుచిత రీతిన) స్థూలంగా (పిచ్చితుగ్లకులా చేస్తూ) ఇక్కడి బడుగు మనిషిని వుద్ధరించడం – బాగు చేయడం – సుఖ పెట్టడం – అనేది వీరి ఆశయం – సంకల్పం అని ప్రకటనలు. ఈ గడ్డన పుట్టిన పార్టీలు అన్నీ (వీటి మూలాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నా – ఎంత పిత్తర పార్టీలు అయినా) బాగు బాగు అని లోగానే అరచినయి! ఇప్పుడు అరుస్తున్నయి! అరుస్తూనే వుంటాయి! ఈ కేకలకు 'ఏరి కోరి తలావక పేరు పెట్టుకుంటారు ఆనక వాటాలు లెక్కేసుకుంటారు.

జెఆర్‌వై, టిఎంఆర్‌వై, ఇందిరా ఆవాస యోజన, డిపి, ఎపి, ఐఆర్‌డిపి, జవహర్ యోజానా, ఇలా సవాలక్ష గుర్తు వుండనన్ని పేర్లు. ఇన్ని పేర్లతోను డబ్బు ధారగా వస్తూనే వుంటుంది. ఆగదు! అక్కడ ఆగనివ్వరు! అదేమో మంచు ముక్కలా చేతుల్లోనే చేతులు పూర్తిగా మారకముందే కరిగిపోతుంది. మంచుగడ్డకి వున్న లక్షణం అదే కదా! 'ఆకలో' అని కేకలేసి – ఎదురు చూస్తున్నవాడికి చేరదు. మనకు మాత్రం రావటం కనిపిస్తుంది! ఎక్కడకు పోతుందో అంతుబట్టదు! లెక్కలు, ఆడిట్లు, రెమి టెన్సులు మాత్రం చాలా పక్కాగా 'మాకూలు'గా వుంటాయి. అయినా – అసలేదయినా – చేరాల్సిన చోటుకు చేరాలంటే – ఎంతో కొంత మిగలాలి కదా! మిగలనిది ఎవరైనా ఏం చేయగలం! ఈ గొప్ప 'చాతాళం' అంతా ఇక్కడి 'బడుగు' మనిషి కోసం.

మొలతాడు కట్టుకున్న ప్రతిఎదవా తోవ చూపేది – ఇటే. రైతు – రాజు. రైతే జాతి జీవనాడి, వెన్నుగర్ర, వానిదే ఈ ధర! (పండించిన పంట ధర మాత్రం దళారిది! రైతు కొనుగోలు చేసే ధర మాత్రం వ్యాపారిది).

ఇది అర్థం అయితే చాలు గుండె ఆగదు. ఒక్కొక్కసారి పగులుతుంది. అంతా దగా, దగా దగా.

అసలీ దేశాన ఏదో ఒక పక్క కరువు రానిదే, లేనిదీ ఎప్పుడు! వరదలూ, వల్ల కాళ్ళు, ఉప్పెనలూ, కాటకాలు, ఆకలి చావులు – దీనికి అంతులేని స్పందన (చాలా దొరుకుతదని).

రాష్ట్ర పాలకులు వస్తారు. డేగల్లా కేంద్ర బృందాలు వాలుతాయి! సర్వేలు జరుగుతాయి. అంచనాలు వస్తాయి! పరిశీలకులు హెలికాప్టర్లలో తిరుగుతారు. సేవా సంఘాలు, అంచనాలు చివరిన పంపకాలు.

ప్రపంచ నిధులు (దేశీయతను తాకట్టు పెట్టినా సరే! వారిదేం పోయేది లేదు కదా) వీటి పంపిణీకి బ్యూరోక్రాట్ల బృందాలు, సలహాలు, సంప్రదింపులు, సప్లిమెంట్లు, ఉచితాలు.

అర్జెంటుగా ఈ మనిషికి, వారనుకున్న ఫలితాలను చేరవేసేందుకు అత్యంత వేగంగా చర్చలు, వాటిపై నిర్ణయాలు – ఆగని కాగితాల పరుగులు, హడావుడి నిరంతరం హడావుడి. ఎవరి పని వారు. ఎక్కడా ఆగదు, ఆగదు.

డ్యూటీ, డ్యూటీ అంతా డ్యూటీయే – పేపరు నిండా ఫొటోలే వరదలా వచ్చి పడుతున్న ఉదారానికి ప్రశంసలు. రిపోర్టులు వాటిలో పాలకులు పూజలు, ప్రారంభోత్సవాలు, పత్రాలు, ప్రశంసలు, సన్మానాలు మరీ రెచ్చిపోయి సేవ చేసిన వారికి అవార్డులు (వీరతాళ్ళు) బ్యూరోక్రాట్లకైతే ప్రశంసలు, ప్రమోషన్లు, రాయితీలు (అప్పనంగా తిన్నవి చాలవన్నట్టు) ఇన్ని జరుగుతున్నా బుక్కెడు బువ్వ దొరకకపోతే మానె – గ్రాగునీరు దొరకదు.

అమ్ముకొనేందుకు మాత్రం బోలెడు నీరు. వేల కోట్ల రూపాయల త్రాగునీటి వ్యాపారం దినదిన ప్రవర్ధమానం, నెర్రె తెరిచిన నేల మాత్రం తడవదు, పూడదు. నల్లమబ్బులేమో తెల్లవారుతుంటయి, వాటిని జమ చేసేందుకు – కోట్ల ఖర్చుతో మేఘమథనాలు – విమానాల ఉరుకులు, పరుగులు. అందుకు ప్రకటనలు, ఆర్భాటాలు, ప్రారంభాలు, కత్తెరలు, మంత్రుల, మందిమాగదువధుల స్థిర చిత్రాలు.

అకాల మేఘాలు, అకాల వర్షాలు, అంతుపట్టని ప్రకృతి! అంతా అల్లడి తల్లడి! అకావికలు, వీటి వెనుక 'అవ్వ' చెరిగిపోతున్న గీతలా చెదరిపోతున్న మనసులా!

సముద్రంపైన, ఎడారులపైన, అడవిపైన, విసుగూ విరామం లేకుండా కురిసే వెన్నెల ఇక్కడ పడదు. సిగ్గు. ఖరీదేం లేదు.

అయాచితంగా అంతటి చల్లదనాన్నీ, వెన్నెలనూ పొందుతున్న మనం న్యాయంగా సిగ్గు పడాలి. ఆ వెన్నెలన ఏపుగా పెరిగి కనిపించే పైరు.

రైతు చెమట చిందించిన ఫలితంగా అమరిన ఏపుధనం.

రెక్కలు ముక్కలు కాగా తడిసిన నేల –
ఊపిరిపెట్టి విత్తగా మొలచిన మొక్క

మనం నిజంగా అడవిననే ఉండి ఉంటే మన ఆకలిని తీర్చుకునేందుకు ఓ కౌస్టు పిట్ట చాలు, కాయ కసురుచాలు, తేనెపట్టు చాలు, కొసారికొమ్మన రాలక మిగిలిన పళ్ళను దులిపితే చాలు! వాగు అడుగున 'చెలమ' నుంచి నీరు తెచ్చినా దప్పిక తీరుతుంది! కానీ....

ఇది అడవి కాదు! జనావాసం! ఇక్కడ గుర్తించవీల్లేని మృగాలు! వాటి ఆలోచనలు! కుట్రలు! సంకెళ్ళు! వీటి నుంచి బయటపడి రావటం ఎట్లా? వీడు మనిషా! స్వరూపాన మాత్రమే మనిషి గద! అక్కా చెల్లెళ్ళ సంబంధ బంధాన్ని కూడా మరిచిన మనిషి వీడు! మనం అమ్మ వడిన ఒకరి తరువాత ఒకరు ఊపిరి పోసుకోవటం–

ఇది అమ్మటం కొనటం కాదు! తలలు మార్చటం కాదు! రాజకీయం కాదు! దీనిని (ఈ బేరాన్ని, బేహారుల్ని) ఆపాలి! నిక్కచ్చిగా నిలువరించాలి! మొట్టమొదటిగా నిర్దాక్షిణ్యంగా చేయవలసిన పని ఇది! కరుణ ఇక్కడ కనిపించరాదు! కనిపిస్తే మనిషిని కట్టెగా చేస్తారు!

మాటలతో మూటలతో స్వేచ్ఛ వస్తుందా! వచ్చిందా ఎక్కడైనా? అప్పనంగా తీసుకోమని ఇస్తారా! తలపడి, తెగబడి తెచ్చుకోవాల్సిందే! అందుకు తగిన తెగువను పోగు చేసుకోవాల్సిందే! తప్పదు!

"పైలం బిడ్డా! భయం పడకు! భయం వద్దురా? అదేరా మనని చంపేది! నడువు! నడక ఆపొద్దు. సొక్కినా, సోలినా, చస్తున్నా, అడుగులు తడబడుతున్నా, అడుగుపడు తున్నా, అడుగుపడుతూనే వుండాలి! నడవక తప్పదు. 'అరే ఆకలి చావుకోసం పురుగుల ముందుకు పైసలు లేకుంటే – చెట్టుకు ఉరేసుకోని చద్దాం అనుకొని తాడుకోసం వెతికేటప్పుడు కూడా అవ్వ – అవ్వ తలంపు. అవ్వ మాట.

"సైసుర బిడ్డా!" కూసంత ఆగు! అంతా బాగైతది అని జొజ్జరకొట్టుడు.

'అమ్మా! ఆకలి! అన్న చావు కేకన కూడా
అదే!

అదేరా! ఏ భాషన గొంతు చించుకొని అరిచినా 'ఆకలే' కనిపిస్తది కదా.

'ఇదిగో! ఒరేయ్!' నీ పోర్లకు నౌకర్లు వచ్చినయి

సంబరంగా వుందా! ఆకలి చచ్చిపోయినది కదా! పోర్ల నౌకర్లను చూసి పెళ్ళిళ్ళు అయినయి! వాళ్ళు వాళ్ళ నౌకర్లకు వాళ్ళ కార్లోనే పోతున్నరు.

బంగళాల్లో వుంటున్నరు. వాళ్ళకీ నౌకర్లు, చాకర్లు ఆనందంగుంది గదరా!

వాళ్ళ బతుకున అది చూద్దమనే గదా! మన బ్రతుకు! అంతా సంబరం, ఆగని సంబరం.

కానీ

ఇది నిజమయ్యేది ఎప్పుడు? అరే! చివరకు కల్లోనైనా కాసేపు కుదార్తంగా నిలవదు కదా!

అవ్వ! హవ్వ!

అరేయ్, ముసలీ, నువ్వు కూస్తె ఆగు! మనిషి బ్రతకాలంటే మొదట తినేందుకు ఇంత 'పిడత' కావలీ గదా! పని చేయనిది పిడచ ఎట్ల! మరి చేద్దామంటే పని దొరకదు. లేదు. పాలకులు ఇవ్వరు.

అంతుమాలిన నేల ఉన్న దేశం. చూపు అందదు! పంట దండిగనే వున్నది! పండుతోంది. కానీ...

చేతికందదు ఈ నేల అందరిదీ, ఆకాశం, నీరు, గాలిలా వాటినీ నిలువునా అమ్ముకుంటున్నారు పేటెంటు చేసుకొని

ఇప్పుడెవ్వడూ దేనినీ 'ఇవి అందరివి' అనేది లేదు! అలా అనే ధైర్యం మనిషికి ఎప్పుడు వస్తది. ఈ రాజకీయాలోళ్ళు రానిస్తారా? అది వస్తే వాళ్ళు బ్రతకరు గదా! అంటే వాళ్ళ బ్రతుకు కోసం మనిషిని చంపాలి. చంపుతాడు. అంచేత చివరకు వుండేటందుకూ, పూడ్చేందుకు పది గజాల నేల దొరకదు! చానా ప్రియం! బతుకంతా ప్రియం! బంగారం నిలవలూ, కరెన్సీలూ, ప్లాటినంలూ వీటి ఖర్చుకు రకరకాల ఆలోచనలు! చందమామపైన దిగడాలు, అక్కడ పోటీలు! కమండలం ప్రవేశాలు–

ఇక్కడ కాడినున్న దున్నపోతు చస్తే! బోలెడు దిగులు, కూడని గుబులు, జీవం కరువైన జీవితాలు, జీవితాలు లేని జీవితాలు.

అవ్వ

ఓసేయ్! ఏంటీ! నీ నసుగుడూ. మనిషనెటోడు ఎట్లా ఉండాలో నీకు తెలుసానే! ఇట్లానేనా! ఇట్లెందుకు ఉన్నట్టు ఆ! అని ఉరిమితే...

"సైసుర బిడ్డా! కాలం అన్నీ తీర్చుకొస్తదిరా! దిక్కులు చూడకు! బెంబేలు పడకు. చెప్పుడు మాట వినకు. నీ తోవ నీది! నిబ్బరంగా వుండు. కుదారంగా మనసు పెట్టి నడుస్తానే వుండు! దరి తగులుతది! తగలాల! ధర్మమది.

"ఓసి నీ పిచ్చిగానీ! అవ్వా ఎంత ఆశే నీకు! ఒట్టి ఆశతో బ్రతుకు నడుస్తాదే?

'నడుస్తదిరా! తప్పక నడవాలె! నడుస్తున్నదదే! ఆ ఆశే అన్నింటినీ వనకూరుస్తది! బే ఫికర్‌గా నడువు!

'అరే ఏందీ, మునలిది! తను చచ్చి మనల్ని చావనీయదే!

ఏందీ సొల్లు! బతుకెట్లా!

'అవ్వా! హవ్వా! పలికి సావవే! నీ జిమ్మడ!

'సచ్చాకా – చెప్పేది నేనే కదరా! బతికినోడి ఆకలి చల్లారేది కాదు అందుకే నడక ఆపకు! బిడ్డా! నడువు! అడుగు కదుపు. ఊ!...

▲